ప్రజల మాట ప్రగతి బాట

సనత్‌నగర్ నియోజకవర్గం



బోయిగూడలో ప్రచారం చేస్తున్న మంత్రి తలసాని, చిత్రంలో నామినేటెడ్ ఎమ్మెల్యే స్టీఫెన్ సన్, కార్పొరేటర్ హేమలత



నా ఓటు నీకే బిడ్డా..! వృద్ధురాలిని ఓటు అడుగుతున్న మంత్రి తలసాని

# సామలకుంట వాసులకు పక్కా ఇండ్లు

## ఎన్నికల ప్రచారంలో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

*అమీర్‌పేట్/బన్సీలాల్‌పేట్, నవంబర్ 24 :* సామలకంట నివాసితులకు త్వరలో మంచి రోజులు రానున్నాయని సనత్‌నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. దశాబ్దాల క్రితమే ఇక్కడ నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవనం కొనసాగిస్తున్నా, ఈ స్థలం వివాదాల్లో ఉన్న కారణంగా గతంలో ఇక్కడ పక్కా ఇండ్ల నిర్మాణాలు చేపట్టలేకపోయామని, ఈ సమస్య త్వరలోనే పరిష్కారం అవుతుందని, ఆ తరువాత ఇక్కడి నివాసితులకు గృహలక్ష్మి పథకం కింద, ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ. 3 లక్షల చొప్పున ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వ ద్వారా మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కార్పొరేటర్ కొలను లక్ష్మిరెడ్డి, సామలకుంట బస్తీ అధ్యక్షులు, డివిజన్ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పుట్టల శేఖర్‌తో కలిసి తలసాని శ్రీనివాస్‌యాదవ్ జరిపిన ఎన్నికల ప్రచారానికి స్థానికుల నుండి విశేష స్పందన వ్యక్తమైంది. ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ తాను ఎమ్మెల్యే కాక ముందు రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి, విద్యుత్, వైద్యం, ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఎలా ఉండేదో అందరికి తెలిసిందేనన్నారు. తాను ఎమ్మెల్యేగా వచ్చిన తరువాతే నియోజకవర్గం రూపురేఖలు మారాయన్నారు. సంక్షేమ పాలన బీఆర్ఎస్‌కే సాధ్యమన్నారు. రూ. 400లకే గ్యాస్ సిలిండర్, రూ. 15 లక్షల వరకు పేదలకు ఆరోగ్య బీమా, రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం సరఫరాకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. నగరంలో ఇల్లు లేని పేదలు 70 వేల మందికి ఇప్పటికే డబుల్ బెడ్రూమ్ కేటాయింపులు జరిగాయని, అదనంగా మరో 30 వేల ఇండ్ల నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. కాగా డిమాండ్‌కు అనుగుణంగా మరో లక్ష ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారన్నారు.



బోయిగూడ కళారంగ్ కాలనీలో మాట్లాడుతున్న మంత్రి తలసాని

### మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట..

తెలంగాణలో మైనార్టీల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం ప్రార్థన అనంతరం మసీదు వద్ద ముస్లిం సోదరులను తమ ఓట్లు వేసి గెలిపించాల్సిందిగా అభ్యర్థించారు. మసీదు అధ్యక్షులు సయ్యద్ నొమానుద్దీన్ తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు కొలను బాల్‌రెడ్డి, ఖలీల్‌బేగ్, ఫాజిల్ తదితరులు పాల్గొన్నారు.

### మీ వాడిని, ఆశీర్వదించండి

గత తొమ్మిదిన్నరేండ్ల కాలంలో బోయిగూడలో జరిగిన అద్భుతమైన అభివృద్ధిని ప్రజలు కండ్లరా చూశారని, సంక్షేమ పథకాలు అర్హులైన పేదలందరికీ అందించామని, తాను మీ వాడినని, మరింత సేవ చేసేందుకు ఈ నెల 30 కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని సనత్‌నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. క్రిస్టియన్ నామినేటెడ్ ఎమ్మెల్యే ఎల్విస్ స్టీఫెన్‌సన్, బన్సీలాల్ పేట్ కార్పొరేటర్ కే.హేమలత, బీఆర్ఎస్ డివిజన్ ఇన్‌చార్జి జీ.పవన్‌కుమార్ గౌడ్‌తో కలిసి ఉదయం బన్సీలాల్‌పేట్ డివిజన్‌లోని కళారంగ్ కాలనీ, ఎంఎన్‌కే సెంట్రల్ కోర్ట్ టవర్స్, సెంట్రల్‌వ్యూ అపార్ట్‌మెంట్, సున్నంబట్టి, మారమ్మ గుడి, అల్ ఫతా హోటల్, ఫ్లోరా హోటల్, కేటీఆర్ పార్క్, లంకరాజు నివాసం వరకు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోయిగూడ ప్రాంతం తన సొంత ఇల్లు లాంటిదన్నారు. ఎలాంటి కష్టం వచ్చినా తాను పేదలకు అండగా ఉంటానని, ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటానని మంత్రి తలసాని అన్నారు. డివిజన్ అధ్యక్షుడు వెంకటేశన్ రాజు, కార్యదర్శి ఎం.మహేందర్, రాజేందర్, నాయకులు ఏసూరి మహేశ్, పుశ్వంత్‌రెడ్డి, బాబన్న, లంబు శ్రీను, లంకరాజు, రమణ, శ్రీకాంత్‌రెడ్డి, లక్ష్మి, లావణ్య, అమృత, నాగలక్ష్మి, అంబిక, దుర్గ, కౌసల్య పాల్గొన్నారు.





సామలకుంట బస్తీ సభలో ప్రసంగిస్తున్న తలసాని, సభలో పాల్గొన్న బస్తీవాసులు



మహిళల సంక్షేమమే మా లక్ష్యం: మహిళలను ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న మంత్రి తలసాని



సనత్‌నగర్ మసీదు వద్ద తలసానిని సన్మానిస్తున్న అధ్యక్షులు సయ్యద్ నొమానుద్దీన్

అభిమానం: మంత్రి తలసానితో సెల్ఫీ దిగుతున్న అభిమానులు



## ఓటు వేసే విధానంపై అవగాహన



బేగంపేట్‌లో ఓట్లు వేసే విధానంపై అవగాహన కల్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బేగంపేట్ నవంబర్ 24: కూకట్‌పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి మాధవరం కృష్ణారావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బేగంపేట్ బీఆర్ఎస్ నాయకులు ఓటర్లను కోరారు. శుక్రవారం బేగంపేట్ డివిజన్‌లో ఇంటింటా ప్రచారం చేశారు. డివిజన్ అధ్యక్షుడు సురేష్‌యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలు సంక్షేమ కార్యక్రమాలను ఆమె వివరించారు. బేగంపేట్ డివిజన్‌లోని మయూరిమార్గ్, అల్లంతోట బావి, శ్యాంలాల్, తాతాచారికాలనీల్లో మాధవరం కృష్ణారావుకు మద్దతుగా బస్తీల్లో ప్రచారం చేశారు. ఈక్రమంలో ఓటు వేసే విధానాన్ని వారు ఓటర్లకు డమ్మీ ఈవీఎంల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీహరి పాల్గొన్నారు.



సినీ నటుడు కాదంబరి కిరణ్‌కుమార్‌తో కలిసి జీ.పవన్‌కుమార్ గౌడ్ పద్మారావునగర్‌లో ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులుఆయూబ్, శరీఫ్, శాహెద్, కరీమ్, దస్తగిరి, బాలకృష్ణ పాల్గొన్నారు. – బన్సీలాల్‌పేట్



భోలక్‌పూర్‌లో మంత్రి తలసానికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు కే.లక్ష్మీపతి, ఏసూరి శ్రీనివాస్, రమేశ్, శంకర్, సత్యం, డొమినిక్, మహేశ్‌లు పాల్గొన్నారు. – బన్సీలాల్‌పేట్



అన్నా..మా ఓటు మీకే.. అంటూ అభయమిస్తున్న మహిళ

### కంటోన్మెంట్ అభ్యర్థి లాస్యనందితకు మద్దతుగా ప్రచారం



